తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం | పేజీలు : 08
25 జూలై 2024




## కేంద్రపై కాంగ్రెస్..
# ఫ్లెక్సీ వార్

- కేంద్రం ఏమిచ్చింది....గాడిద గుడ్డు! అంటూ
- నగరంలో కాంగ్రెస్ పేరిట వెలిసిన బ్యానర్లు

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**హైదరాబాద్, జూలై 24 (జనం సాక్షి) :**

కేంద్ర బడ్జెట్-2024లో తెలంగాణ రాష్ట్రాని అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వినూత్న రీతిలో నిరసన తెలిపారు. 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు ఏమిచ్చింది..? గాడిద గుడ్డు' అంటూ వినూత్న రీతిలో కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ 8ఎంపీ సీట్లు గెలిచిందని.. అయితే 8సీట్లు ఇచ్చిన రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో దక్కింది మాత్రం గాడిద గుడ్డు అంటూ బ్యానర్లపై పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని అనేక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే తీవ్రస్థాయిలో చర్చ మొదలైంది. బడ్జెట్ కేటాయింపుల్లో రాష్ట్రానికి ఎలాంటి ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై బీజేపీపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రధాని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సహా రాష్ట్ర ప్రతిపక్షాలు సైతం మోడీ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడుతున్నారు. తెలంగాణ అంటే మీకెందుకంత ద్వేషం అని నిప్పులు చెరుగుతున్నారు. తెలంగాణపై వివక్ష చూపించారని, మాపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధిస్తున్నట్లు కనిపిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చినప్పుడు స్వయంగా వెళ్లి స్వాగతం పలికి మరి పెద్దన్న పాత్ర పోషించమని అడిగానని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని చిన్నచూపు చూడడం సరికాదని మండిపడ్డారు. తాను మూడుసార్లు స్వయంగా ఢిల్లీకి వెళ్లి నిధులు ఇవ్వాలని మోడీని అడిగినట్లు రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. తమ నేతలు సైతం 18సార్లు కేంద్ర పెద్దలను కలిశారని అయినా చివరికి అన్యాయమే జరిగిందని ఆగ్రహం

## కస్టమర్లకు ఓలా మేనేజర్
# కుచ్చుటోపి






- బైక్‌ల కోసం అడ్వాన్స్ డబ్బులు తన అకౌంట్‌లోకి...
- శంషాబాద్ ఓలా ఎలక్ట్రిక్ బైక్ షోరూం వద్ద కస్టమర్ల ఆందోళన
- షోరూంలోనే డబ్బులు చెల్లించాం... యజమాన్యమే బాధ్యత వహించాలంటు చెల్లించిన రసీదులతో ఆందోళన

2



## సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

**ఇబ్రహీంపట్నం, జూలై 24(జనం సాక్షి) :**

వన మహోత్సవం, మహిళా శక్తి, వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై జిల్లా కలెక్టర్ శశాంక వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, స్పెషల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవంలో వర్షాకాలంలోనే మొక్కలు నాటే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండల అధికారులు, గ్రామస్థాయి స్పెషల్ అధికారులు ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామంలో రోజువారీ నిర్వహించే పనులను విధిగా నిర్వహించాలని, త్రాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధం పై ప్రతి రోజు నివేదికను పంపించాలని డీపీఓకు సూచించారు. అంతే గాకుండా అధికారులు గ్రామాల వారీగా సందర్శించాలన్నారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు



## ఇంటింటికి మొక్కలు నాటండి

పర్యావరణాన్ని కాపాడండి : మున్సిపల్ చైర్మన్ సుష్మారెడ్డి

## అంగ వైకల్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం

2

# కస్టమర్లకు ఓలా మేనేజర్ కుచ్చుటోపి

**శంషాబాద్, జూలై 24 (జనంసాక్షి) :**
శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎలక్ట్రిక్ బైకుల కొనుగోలు కోసం అడ్వాన్స్ చెల్లించిన కస్టమర్స్ కు శంషాబాద్ ఓలా ఎలక్ట్రిక్ బైక్ షోరూం మేనేజర్ వర్మ కుచ్చుటోపి పెట్టారు. దీంతో కస్టమర్లు షోరూం వద్ద బుధవారం పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని మేనేజర్ ను శిక్షించాలని నినాదాలు చేశారు. కట్టిన డబ్బులకు యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ లో ఓలా ఎలక్ట్రిక్ బైక్ ల కోసం మేనేజర్ వర్మను సంప్రదించామని తెలిపారు. బైకు కొనుగోలులో కొంత భాగం ముందస్తు రుసుము చెల్లించమన్నారు. నిర్ణీత కాలపరిమితి ముగిసిన తరువాత బైకు కోసం ఓలా షో రూంకు వచ్చి అడిగితే మేనేజర్ లేదని అక్కడున్న సిబ్బంది తెలపడంతో చాలాసార్లు వెనదిరిగిపోయాం. ఆయన నెంబర్ కు ఫోన్ చేస్తే ఎలాంటి స్పందన లేదు. అనుమానం వచ్చి విషయాన్ని ఆరా తీస్తే తాము కట్టిన డబ్బులు మేనేజర్ తన సొంత ఖాతాలోకి మళ్లించుకున్నట్లు తెలిసింది. దీంతో అడ్వాన్స్ చెల్లించిన వారందరూ ఓలా ఎలక్ట్రికల్ బైక్ షోరూం వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బైకులు కావాలని అడిగితే యాజమాన్యం కస్టమర్లు చెల్లించిన డబ్బులు కంపెనీ అకౌంట్ లోకి రాలేదని సెలవిచ్చారు. మేనేజర్ వర్మ గత వారం రోజుల నుంచి షో రూమ్ లో విధులకు హాజరు కావడం లేదన్నారు. డబ్బులు చెల్లించి వాహనాలు తీసుకుపోవాలని షోరూం నిర్వాహకులు తెలపడంతో ఆశ్చర్యం వ్యక్తం చేశారు. దీంతో తమకు న్యాయం చేయాలని కోరుతూ పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. మేనేజర్ వర్మకు డబ్బులు కట్టిన రసీదులను చూపిస్తూ బైకులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కస్టమర్లను ఓలా యాజమాన్యంలో పనిచేస్తున్న మేనేజర్ సిబ్బంది మోసం చేశారని తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి ఓలా యాజమాన్యం పై చర్యలు




తీసుకోవాలని డిమాండ్ చేశారు. కస్టమర్లు డబ్బులు చెల్లిస్తున్న విషయంపై ఓలా యాజమాన్యం ఎందుకు నిఘా పెట్టలేదని ఆయనను ఎందుకు వదిలేసారని ఎంతో పేరున్న ఇలాంటి సంస్థలు అందులో పని చేసే వ్యక్తుల విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. మేనేజర్ వర్మ నుంచి డబ్బులు యాజమాన్యం తీసుకుంటుందా లేదా అనేది తమకు సంబంధం లేదని తాము ఓలా ఎలక్ట్రిక్ బైక్ షోరూం లో డబ్బులు చెల్లించామని మేనేజర్ ఇంటికి వెళ్లి చెల్లించలేదని అన్నారు. మేనేజర్ అవినీతి , చీటింగ్ చేసినందుకు యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం మేనేజర్ విషయంలో తమకు ఏమాత్రం సంబంధం లేదని చెప్పడం సరైనది కాదన్నారు. యాజమాన్యం స్పందించి వెంటనే బాధితులకు న్యాయం చేయాలన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ కస్టమర్లు ఓలా ఎలక్ట్రిక్ బైక్ షోరూం నుంచి నేరుగా ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్ కు వెళ్లి జరిగిన ఘటనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశామన్నారు.

# ఇంటింటికి మొక్కలు నాటండి

శంషాబాద్, జూలై 24 (జనంసాక్షి) :
వనమహోత్సవంలో భాగం కండి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడండి. శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి వన మహోత్సవంలో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మొక్కల పెంపకంపైనే మానవాళి మానుగడ ఆధార పడింది, మొక్కలు నాటడం అందరి బాధ్యతగా గుర్తించాలని,చెట్లు ఎక్కువగా ఉన్న ప్రాంతం లో ఎక్కువ వర్షాలు కురుస్తున్నాయన్నారు. మునిసిపాలిటీ పరిధిలోని ప్రజలందరు ఇంటికో మొక్కను నాటి సంరక్షించాలన్నారు. విరిగా మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గోపాల్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ బి.సుమన్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య, వార్డు కమిటీ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రపై కాంగ్రెస్...ఫ్లెక్సీ వార్

వ్యక్తం చేశారు. బ్జడెట్‌లో తెలంగాణ పదాన్నే నిషేధించారని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు గుర్రుగా ఉన్నారు. తెలంగాణపై ఎందుకంత చులకన భావం అంటూ మండిపడుతున్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో భాజపాకు ఆదరణ పెరిగిందని అలాంటప్పుడు నిధులు కేటాయించకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్‌తో సమానంగా 8ఎంపీ సీట్లు ఇచ్చినా మీకు సరిపోలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విభజన హామీల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కి బడ్జెట్‌లో ప్రాధాన్యం కల్పించారని, అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్లు కేటాయించారని చెప్పారు. మరి తెలంగాణ మీకు గుర్తు రాలేదా అంటూ కాంగ్రెస్ శ్రేణులు ప్రశ్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పదేపదే తెలంగాణకు వచ్చినప్పుడు రాష్ట్ర ప్రజలు గుర్తున్నారు కదా, మరి బ్జడెట్ కేటాయింపులు చేసేటప్పుడు ఆ ప్రజలు మీకు గుర్తు రాలేదా? అంటూ మోడీని ప్రశ్నిస్తున్నారు. మీరు చేసిన పనిని తెలంగాణ సమాజం గమనిస్తోందని కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తున్నారు.

# సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థలలో చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్ లను ఏర్పాట్లు చేయాలని, మైక్రో ఎంటర్ ప్రైజెస్, మీ సేవా కేంద్రాలు, స్టిచింగ్, మహిళా శక్తి క్యాంటీన్, జిల్లా, మండల, గ్రామాల వారీగా మహిళా సమైక్య సంఘాల గ్రూప్ లను ఎక్కువగా ఏర్పాటు చేయాలని ఆన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ ల ఏర్పాటు పారదర్శకంగా ఉండాలని అన్నారు. బస్టాండ్ సమీపంలో, జనాలు ఎక్కువగా రద్దీ ఉన్నచోట గుర్తించి క్యాంటీన్ లు ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, సంక్షేమ శాఖ అధికారి పద్మజా రమణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామేశ్వరి దేవి, జిల్లా అటవీ అధికారి సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**కొడంగల్ జూలై 24(జనం సాక్షి) :** హైదరాబాద్‌లోని బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సంధర్భంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి,మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగ వైకల్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి







**కొడంగల్ జూలై24(జనం సాక్షి):**
అంగ వైకల్య రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. బుధవారం బొంరాస్ పేట్ మండలంను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి శారీరక వైకల్యంపై చేపట్టాల్సిన సర్వే పై ఏఎన్ఎం, ఆశ వర్కర్, అంగన్వాడి, ఎంఎల్ హెచ్ పీ, సూపర్ వైజర్ లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అవగాహన కార్యక్రమానికి వచ్చిన సిబ్బందిని ఉద్దేశించి ఆన్లైన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామాల్లో శారీరక వైకల్యంపై ఇంటింటి సర్వే చేసే క్రమంలో క్షేత్ర స్థాయిలో ప్రతి బిడ్డను క్షుణ్ణంగా పరిశీలించి వైకల్యాలను గుర్తించాలన్నారు.ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లల్లో వైకల్యాన్ని త్వరలో గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించినట్లయితే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. అంగవైకల్యంతో పాటు శారీరక , మానసిక రుగ్మతలను కూడా గుర్తించి అవసరమైన చికిత్సలను చేయించడం జరుగుతుంది ఆమె అన్నారు. చిన్నపిల్లల్లో వైకల్యాలను గుర్తించే సిబ్బంది బాగా పని చేసినట్లయితే ఎంతోమంది పిల్లలకు మేలు చేసిన వారమవుతమని అన్నారు.బొంరాస్ పేట్ ను రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందున ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకొని పనిచేసి ఆదర్శంగా మిగిలిపోవాలని ఆమె సూచించారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. అంగవైకల్యంతో ఇబ్బంది పడే పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. పేదరికంతో ఉండే కుటుంబాలకు ఇలాంటి సర్వే మూలంగా ఎంతో లబ్ధి పొందుతారని ఆయన అన్నారు. చిన్న వయసులో వ్యాధిని గుర్తించినట్లయితే శస్త్ర చికిత్సల ద్వారా వైకల్య సమస్యలను తీర్చవచ్చునని ఆయన అన్నారు.ఆశ, అంగన్వాడి వర్కర్లు సర్వే నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కావాల్సిన వసతులపై నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.త్రాగునీరు, టాయిలెట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా విద్యుత్తు, ఫర్నిచర్ కి సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. బొంరాస్ పేట్,తుంకిమెట్ల, నాందాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మత్తు పనులు, టాయిలెట్ల నిర్మాణం, త్రాగునీరు వంటి సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పనులను పరిశీలించారు.రైతు వేదికలో మొక్కలు నాటారు.ఈ అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి,డిఎంహెచ్ ఓ పల్వాన్ కుమార్,డిఐఓ బుచ్చిబాబు, డాక్టర్ రవీందర్ యాదవ్,డాక్టర్ శివరాజ్, డాక్టర్ హేమంత్ పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్



**కొడంగల్, జూలై 24(జనం సాక్షి) :** కేంద్ర మంత్రి తెలుగు కోడలు నిర్మలా సీతా రామన్ తెలంగాణ రాష్ట్రానికి భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారని ఆశించాం కాని దక్కింది శూన్యం అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్ బుధవారం కొడంగల్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లుఆడుతూ భారీగా బడ్జెట్ నిధులు రూ.48,21,000 కోట్లతో పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్ద పీట వేశారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ అనే పదమే ఉచ్ఛరించలేదు.కాంగ్రెస్,బీజేపీ రెండు జాతీయ పార్టీలు కలిసి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిరాశ మిగిలించిందని తెలంగాణ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందని తెలిపారు.ఈ ప్రాంతం నుంచి ఎనిమిది మందినీ కేంద్ర ప్రభుత్వంపై నమ్మకంతో పార్లమెంటుకు పంపితే పక్క రాష్ట్రంపై చూపించిన ప్రేమ ఈ ప్రాంతం పైన లేకపోవడం బాధాకరమైన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచి ఈ ప్రాంతం పై సవితి తల్లి ప్రేమ చూపించిందని ఇప్పటికైనా ఈ ప్రాంత ఎంపీలు కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి అత్యధిక నిధులు తీసుకురావాలని లేనిపక్షంలో ఈ ప్రాంత ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని గుర్తు చేశారు.




గ్రంథాలయ చైర్మన్‌కు టీఎన్‌జీవోస్ నేతల సన్మానం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్.. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘానికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మారం జగదీశ్వర్, కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్)ని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ జిల్లా సంఘ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా డాక్టర్ రియాజ్ తెలంగాణ సాధనలో ఉద్యోగుల త్యాగాలను మరువరానివని, ఉద్యగుల వల్లనే తెలంగాణ ఆవిర్భావం జరిగిందని కొనియాడారు. ఉద్యమకాలంలో ఉద్యోగులతో కలిసి పనిచేసిన మధుర స్మృతులను గుర్తు చేసుకొన్నారు. నూతన అధ్యక్ష కార్యదర్శులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశించారు. డాక్టర్ రియాజ్‌కు జగదీశ్వర్, డాక్టర్ ముజీబ్ ఘనంగా సన్మానించి, డాక్టర్ రియాజ్ గారి హయాములో గ్రంధాలయ సంస్థ పూర్తిగా అధివృద్ధి చెంది దేశంలో ఆదర్శంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘ సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామ రావు, హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షుడు కే శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షా కార్యదర్శులు గడ్డం జ్ఞానేశ్వర్, గంగాధర్, ధనరాజ్ పాల్గొన్నారు



**సంగారెడ్డి మార్కెటింగ్ వైస్ చైర్మన్‌గా నియమితమైన బి.అశోక్ రెడ్డిని ఇంటికి వెళ్లి సన్మానించిన జగ్గారెడ్డి.. కార్యక్రమంలో అశోక్ రెడ్డి వాల్ల అమ్మ ప్రమీళ, తమ్ముడు నాగిరెడ్డి ఉన్నారు. సంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి)**

# రేవంత్ సర్.. మమ్మల్ని ఆదుకోండి

**హైదరాబాద్ (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం అవతరించాక బిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం ను చేపట్టింది. ప్రతి సంవత్సరం లక్షల్లో మొక్కలు నాటడం కోసం నర్సరీల్లో మొక్కలు పెంచుటకోసం ప్లాస్టిక్ బ్యాగులు సరఫరాకై టెండర్లను ఆహ్వానించి కొద్దిమంది గుత్తేదారులకు అప్పజెప్పింది. అలా బ్యాగులు సరఫరా చేసిన వారు సుమారుగా 15 మంది కాంట్రాక్టర్లు ఉన్నారు. కానీ గడిచిన రెండు సంవత్సరాల నుండి బ్యాగులు సరఫరా చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల కాలేదు. చిన్న చితక కాంట్రాక్టర్లు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి బ్యాగులు సరఫరా చేస్తే బిల్లులు రాకపోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. అప్పులు చేసి పెట్టుబడి పెట్టడం తో సకాలం లో బిల్లులు రాక వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందని పలువురు కాంట్రాక్టర్లు వాపోయారు. తక్షణమే మా యందు దయతలచి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వేడుకుంటున్నారు పలువురు కాంట్రాక్టర్లు.




*'గత ప్రభుత్వంకు లక్షల్లో ప్లాస్టిక్ బ్యాగులు సరఫరా చేశాం. కానీ ఇప్పటివరకు రెండు సంవత్సరాల బిల్లులు రాలేదు. అప్పులు తెచ్చి పెట్టాము. కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. దయచేసి మా పరిస్థితి అర్థం చేసుకుని రేవంత్ రెడ్డి గారు మా పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతున్నాము'*

**దీకొండ రమేష్, కాంట్రాక్టర్**



# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి, జూలై24 (జనంసాక్షి) :** గడచిన పది సంవత్సరాలలో హైదరాబాద్ మహానగరాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు దే అని మల్కాజ్‌గిరి నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జేఏసీ వెంకన్న పేర్కొన్నారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం మల్కాజిగిరి చౌరస్తాలో జెఏసి వెంకన్న ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. జేఏసీ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టిన ఘనత కెసిఆర్ ది అయితే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని ఐటీ రంగంలో ముందుకు తీసుకెళ్లిన ఘనత కేటీఆర్ దే అని పేర్కొన్నారు. బిఆర్ఎస్ కు త్వరలోనే పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, ఉపేందర్ రెడ్డి, రాము యాదవ్, చిన్న యాదవ్, ఉపేందర్, నీలం సతీష్, బాబు పాటిల్, నర్సింగ్, నరసింగరావు, శ్రీనివాస్ గౌడ్, సిద్ధి రాములు, చంద్రమౌళి, భాగ్యానంద్, సత్తయ్య, ఇబ్రహీం, నవాబ్, సూరి, బాలకృష్ణ, విజయ కుమారి, కవిత, వైశాలి, ఉమారెడ్డి,రజిని,కృష్ణ, బైరు అనిల్, కిట్టు,చోటు,సతీష్, నవీన్, వేణు, శ్రీధర్, రాంబాబు లక్ష్మణ్, సుఖేష్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## క్రీడారంగంలో ప్రతి ఒక్కరూ రాణించాలి : కొండా విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, జూలై 24 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రం అనేక వనరులతో కూడిన సుసంపన్న రాష్ట్రమని, ఇక్కడ ఏ రంగంలోనైనా రాణించడానికి అనువైన అవకాశాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని యూసఫ్ గూడా పరిధి కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన చందానగర్ పిజెఆర్ స్టేడియంకు చెందిన కుంగ్ ఫూ క్రీడాకారులను హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడారంగంలో ఎన్నో మట్టిలో మాణిక్యాలు దాగి ఉన్నాయని, సరైన పద్ధతిలో వాళ్లకు తరఫున ఇవ్వడం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు మంచి అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవను చూపి ఆయా రంగాలలో క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా క్రీడాకారులను వెలికి తీసి వారిని సానబెడితే ఉత్తమ క్రీడాకారులుగా రూపుదిద్దుకోవడం జరిగి తీరుతుంది అన్నారు. అనంతరం నైపుణ్యం ప్రదర్శించిన కుంపు క్రీడాకారులందరికి 10 వేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహం అందచేసారు. ఉత్తమ ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్క క్రీడాకారునికి హెూప్ ఫౌండేషన్ ద్వారా తగిన చేయూతను అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. పథాకాలు సాదించిన వారిలో డి పూజిత (3 బంగారు పథకాలు), నటేశ్వర్ , బాలాజీ, మహీర్ బంగారు పతకం, రాజు, రాయన్, వేదిక, గీతా కృష్ణ, బిందు, రుత్విక్ వెండి పథకాలు సాదించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకుడు డప్పు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# వృద్ధులలో దృష్టి లోపంతో ముడిపడి ఉన్న మేధా క్షీణత

**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ (జనంసాక్షి) : ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)లోని సామాజిక ఆరోగ్య నిపుణులు వారి అంతర్జాతీయ సహకారులతో కలిసి బిఎంజె ఓపెన్ యాక్సెస్ అనే శాస్త్రీయ పత్రికలో ప్రచురించిన ఒక కొత్త పేపర్ దృష్టి లోపం ఉన్న వృద్ధులలో మేధో సామర్థ్యాల వైకల్యం అధిక ప్రాబల్యాన్ని వెల్లడిస్తున్నది. వృద్ధులలో నలుగురిలో ఒకరు మేధో సామర్థ్యాల వైకల్యంతో జీవిస్తున్నారని పేపర్ కనుగొన్నది. నిజానికి దృష్టిలోపం లేనివారితో పోలిస్తే దృష్టిలోపం ఉన్నవారికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉండే అవకాశం 4 రేట్లు ఉన్నది. మరింత దృష్టిలోపంఉన్న వృద్ధులు మేధో సామర్థ్యాల వైకల్యానికి గురయ్యే అవకాశం ఉందని పేపర్ కనుగొంది. సమీప దృష్టి వైకల్యం (అంటే కళ్లద్దాలు లేకుండా ఫోన్ లేదా పుస్తకాలు చదవలేని స్థితి) కూడా మేధో సామర్థ్యాల వైకల్యంతో సంబంధం కలిగి ఉన్నది. ఇది ప్రతి నలుగురు వ్యక్తులలో ఒకరిని సమీప దృష్టి వైకల్యంతో ప్రభావితం చేస్తున్నది.

# బ్యాడ్మింటన్‌లో సత్తా చాటిన సాన్వి

## అభినందించిన మణికొండ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్, చైర్మన్ వేణు ముప్పాల




**రాజేంద్రనగర్ (జనంసాక్షి) :** శ్రీకాకుళంలోజరిగిన బ్యాడ్మింటన్ పోటీల్లో అండర్11 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో సాన్వీ లట్టాల అద్భుతమైన ఆటతీరుతో ఫైనల్ లో గెలిచి స్టేట్ లో జరిగే టౌర్నమెంట్‌కి అర్హత సాధించింది. సెమీ ఫైనల్ మ్యాచ్‌లో నదియా మీద 30/16 పాయింట్స్‌తో గెలుపొంది ఫైనల్ చేరుకుంది... ఫైనల్స్ లో జయశ్రీ మీద 30/05 తో గెలుపొంది గోల్డ్ మెడల్ సాధించింది. అండర్ 13 గర్ల్స్ డబుల్స్ విభాగంలో సాన్వి లట్టాల జ్యోస్న డబుల్స్ జోడి గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. ఫైనల్ లో హిమశ్రీ, మోక్షశ్రీ జోడి మీద అద్భుతమైన ఆటతో 30/27 స్కోర్ తో పోరాడి గెలుపొందారు. విజేతలకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీ సాగర్ సాంబమూర్తి, జిల్లా సీఈఓ సూరిబాబు, ట్రోఫీ సర్టిఫికెట్ బహుకరించారు. యు11 యు13 స్టేట్ టోర్నమెంట్ కి అర్హత సాధించిన సాన్వి లట్టాల ని మణికొండ మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్, చైర్మన్ వేణు ముప్పాల అభినందించారు. అంతర్జాతీయ క్రీడాకారులు మ్యాచ్ పాయింట్ కోచ్ లు జేబీఎస్ విద్యాధర్ బివిఎస్కెలింగేశ్వర్ , సాన్వి ని ఇంకా ఎన్నో టౌర్నమెంట్స్ లో గెలిచి స్టేట్ లెవెల్ లో సత్తా చాటాలని అభినందించారు. ఈ సందర్భంగా అన్ని విధాలుగా సాన్వి ని ప్రోత్సాహిస్తున్న శ్లోకా స్కూల్ యాజమాన్యాన్నీ సాన్వి తల్లిదండ్రులను కూడా అభినందించారు.

## చికెన్ షాప్‌లో వేస్ట్ మెటీరియల్ కోసం ప్రతేక వాహనాన్ని ఏర్పాటు చేస్తాం : మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**జవహర్‌నగర్ (జనంసాక్షి) :** జవహర్ నగర్ పరిధిలో చికెన్ షాపుల యాజమాన్యంతో బుధవారం రోజున చర్చించిన జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్.. జవహర్ నగర్‌లో మాంస మటన్ దుకాణాలు చెత్త వ్యర్థాలను పరిసర ప్రాంతాల్లో వేయకుండా వారికి సూచనలు సలహాలు అందించారు. వారికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. నగరంలో ఎక్కడైనా చెత్త వేసినచో వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, ఎస్ఐ, స్థానిక కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ జవహర్ నగర్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, చికెన్ షాపుల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, చికెన్ మటన్ షాపుల యజమానులు పాల్గొన్నారు.

## వైభవంగా నల్ల పోషమ్మ విగ్రహ ప్రతిష్టాపన



**కొడంగల్ (జనంసాక్షి) :** కొడంగల్ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డ్ పాత కొడంగల్ గ్రామంలో బుధవారం రోజు నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ హాజరయ్యారు.గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శంకర్ నాయక్, సంగప్ప ఆలయ పూజారి గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**రాజేంద్రనగర్,జూలై 24(జనంసాక్షి) :** లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందేలా కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన మద్దెల లావణ్య కి రూ.60 వేలు చెక్కును, నాగుల విక్రమ్ కు రూ.25వేల చెక్కును బైరాగి గూడకు చెందిన డి. రాజుకు రూ. 27 వేల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కార్పొరేటర్ సాగర్ గౌడ్ నాయకులు పాపయ్య యాదవ్, గోకరి సురేష్ గౌడ్, ఎం. నాగేష్ గౌడ్, యన్. సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## బిటీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్లు



**రాజేంద్రనగర్,జూలై 24(జనంసాక్షి) :** అభివృద్ధి ప్రజా సంక్షేమం ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని 8వ వార్డు కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జయశంకర్ పార్క్ నుంచి గాంధీ పార్క్ వరకు చేయుచున్న బీటీ రోడ్ పనులను కౌన్సిలర్ పరిశీలించారు. ఇందులో 7వ వార్డు కౌన్సిలర్ పద్మారావు, నవీన్ గురుకుల , వినయ్ , ప్రమోద్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పోలీసు కళాబృందం అవగాహన



**పెద్దేముల్ జులై 24(జనం సాక్షి) :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాల్య వివాహాలు అనర్థాలు తదితర సామాజిక అంశాలపై విద్యార్థులకు, వికారాబాద్ జిల్లా పోలీస్ కళాజత బృందం ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగాతాండూర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ అశోక్, పెద్దేముల్ ఎస్ఐ గిరి ఆధ్వర్యంలో బుధవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని గొట్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు, పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో షి టీమ్, యాంటీ ఉమెన్ ట్రాఫిక్ యూనిట్ సంబంధించిన అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ, యువకులు మత్తు పదార్థాలు వినియోగించడం వల్ల జరిగే అనర్దాలు గురించి, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు,రోడ్డు భద్రతా నిబంధనలు, ప్రేమ వివాహాలు వాటి అనర్దాలు,పోలీస్ చట్టాల గురించి విధ్యార్థులకు వివరించారు. విద్యార్దులు చదువుకునే వయసులో ప్రేమ పట్ల ఆకర్షితులై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దనిఅన్నారు,ఉన్నత చదువులు చదివి తమ కన్నవారి కలలు, నెరవేర్చాలనిఅన్నారు,అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలనరు,ఎవరైనా అపరిచిత వ్యక్తులు కాల్ చేసి మీకు లాటరీలు తగిలినాయి.మీకు లోన్స్ ఇస్తామని, తక్కువ ధరకే ఆన్లైన్ లో వస్తువులు వస్తాయని ఇలా అనేక రకాలుగా మోసాలు జరుగుతాయనిఅన్నారు, వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తుల పట్ల అనుమానం ఉన్నా వెంటనే పోలీసు వారి డయల్ 100కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే యువత మత్తు పదార్థాలకు బానిసలు కారాదని మత్తు పదార్థాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలపాలి, అలాగే రోడ్డుపై వెళ్తున్నప్పుడు పరిమిత వేగంలో వెళ్లాలని తప్పకుండా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. కళాబృందం సభ్యులు ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులపై పాటల రూపంలో మాటల రూపంలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, గాయత్రి, ఉపాధ్యాయులు.కళా జత బృందం సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో తెలంగాణకి మొండిచెయ్యే

### కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజ్



**కొడంగల్ జూలై 24(జనంసాక్షి) :** కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మొండిచెయ్యే ఎదురైందని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజు అన్నారు. కొడంగల్ పట్టణ కేంద్రంలో బుధవారం రోజు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సింది నిధులు కేంద్రంలో పరిపాలించే బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్టనికి టాక్స్ రూపంలో రూపాయలు చెల్లిస్తే 43 పైసలు తెలుగు రాష్ట్రానికి చెల్లిస్తుంది.పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా, విభజన చట్టాల హామీలు, కొత్త నవోదయ పాఠశాలలకు ఇలా ఏ ఒక్కదానికి బడ్జెట్ కేటాయించలేదని అన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ



**శంకర్‌పల్లి, జూలై 24(జనంసాక్షి) :** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కే. తారక రామారావు జన్మదిన వేడుకలు శంకరపల్లి లో ఘనంగా నిర్వహించారు. బుధవారం కేటీఆర్ జన్మదినం సందర్భంగా శంకర్పల్లి ప్రభుత్వాసుపత్రిలో టిఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి కే తారకరామారావు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శంకరపల్లి సహకార సంఘం అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, గాజుల గూడెం మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మహాలింగాపురం మాజీ ఎంపీటీసీ భవాని యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ నాయకులు ఉపేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రాజేందర్ వెంకటేష్ ప్రసాద్, శంకరపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రేవతి రెడ్డి అన్నపూర్ణ మరియు సిబ్బంది ఉన్నారు.

## నిత్య యోగ సాధనకు అందరూ ఆహ్వానితులే

### యోగ సేవ రత్న ఇస్మాయిల్ గురూజీ



**మహేశ్వరం, జులై 24 (జనం సాక్షి) :** అధిక బరువు బిపి షుగర్ మోకాళ్ళ నొప్పులు నడుము నొప్పులు సర్వేకల్ స్పాండి లైటిల్స్ ఆస్తమా మైగ్రేన్ డిప్రెషన్ వంటి సమస్యలకు శాశ్వత పరిష్కార యోగం యోగ అని యోగరత్న, యోగసేవారత్న స్వధర్మయోగి అవార్డ్స్ గ్రహీత ఇస్మాయిల్ గురూజీ తెలిపారు అష్టాంగ యోగ పవర్ యోగ క్రియ యోగ సైదాలజిన్ బుద్ధ మెడిటేషన్ యోగ సాధన కార్యక్రమం కొత్తపేట హుడా కాంప్లెక్స్ లో లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ నందు ఉదయం 5 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు నిర్వహించబడును అని తెలియజేశారు ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని ఆయన తెలియజేశారు. విద్యార్థుల కోసం ప్రతి గురువారం ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు యోగా కార్యక్రమాలు నిర్వహించబడతాయి అని ఆయన తెలియజేశారు పేరు నమోదు కోసం 960 32 565 72 నెంబర్ సంప్రదించవచ్చు నని తెలిపారు.

# ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు.. వక్ఫ్ భూమిగా మారుస్తుండ్రు..

**మొయినాబాద్ జులై 24( జనం సాక్షి ) :** మండల పరిధిలోని చిలుకూరులో రెండు రోజుల నుంచి జరుగుతున్న ఘర్షణ సందర్భంగా ఈరోజు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించారు అలాగే సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఈనెల 30 వరకు మొయినాబాద్ లోని చిలుకూరు ఆలయ పరిసర ప్రాంతంలో 144 సెక్షన్ విధించడం జరిగింది బజరంగ్ దళ్ మరియు హిందూ సంఘాలు ఉదయం చిలుకూరు ఆలయ పరిసరాలలో ధర్నాలు నిర్వహించారు ఈ నేపథ్యంలో చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ తో పోలీసు వారు సర్దిచెప్పి బజరంగ్దళ్ చేస్తున్న ధర్నాలు విరమింప చేయడం జరిగింది ఈ ఘర్షణకు ముఖ్య కారణమైన 133 సర్వేనెంబర్ లో గల నాలుగు గుంటల భూమిలో ఇంతకుముందు ఉన్న గుర్రాల శాలను కూల్చివేయడంతో ప్రారంభమైందని చెప్పొచ్చు కానీ ముస్లింలు మాత్రం అది గుర్రాల శాల కాదు అది మసీదు అని కాబట్టి అక్కడ ఎక్కడైతే మసీదు కూల్చారో అక్కడనే కొత్తది మసీదు నిర్మించాలని వారు ప్రభుత్వ అధికారులకు తెలపడంతో ఎలాంటి ఎంక్వయిరీ లేకుండా మసీదును నిర్మించాలని ఎమ్మార్వో దగ్గరుండి మరి మసీదు నిర్మాణానికి పూనుకోవడం జరిగింది కానీ రికార్డులు పరిశీలిస్తే



1955-78 వరకు ఈ భూమి ప్రభుత్వ భూమిగా 1978 లో కబ్రస్తాన్ (సమాధుల) భూమిగా,ఆ తర్వాత ఇది1989 లో గెజిట్ నుంచి వక్స్ బోర్డ్ కింద పడిందని రికార్డుల ద్వారా తెలుస్తుంది. అలాగే అక్కడ ఎలాంటి మసీదు లేదని చుట్టుపక్కల గ్రామ ప్రజలు తెలుపుతున్నారు కాబట్టి ఇలాంటి చర్యలు జరగకుండా, అలాగే ఎలాంటి ప్రార్థన స్థలాలు నిర్మించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు కోరుతున్నాయి అతి పవిత్రమైన చిలుకూరు బాలాజీ ఆలయ పరిసర ప్రాంతాలలో రెండు కిలోమీటర్ల మేర రేడియేషన్ పరిధిలో ఎలాంటి అన్యమతస్తుల ప్రార్థనా స్థలాలు కానీ, మసీదులు కానీ నిర్మించవద్దని తిరుపతి క్షేత్రానికి ఎలాంటి జీవో ఉందో అలాంటి జీవోను కూడా చిలుకూరు బాలాజీ ఆలయానికి అనుమతించాలని రంగరాజన్ డిమాండ్ చేశారు కాబట్టి ఇక్కడ ప్రభుత్వ భూములు ఉన్న ప్రాంతాలను వక్ఫుర్డ్ కింద మార్చడం చాలా దారుణమని ఇంకా ఇలాంటివి ఎక్కడైనా ఉంటే ప్రభుత్వం చర్యలు తీసుకొని అన్నింటిని బయటకు తీయాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించకూడదని అలాంటి భూములను ఏమైనా ఉంటే ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ భూమిగా మార్చి దేశ ప్రజల ప్రయోజనాల గురించి వాడాలని ప్రజలు కోరుతున్నారు

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మొయినాబాద్ (జనంసాక్షి) :** మొయినాబాద్ మండల కేంద్రంలో గల రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత రెడ్డి కార్యాలయంలో బి.ఆర్.యస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి అధ్వర్యంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బి.ఆర్.యస్ పార్టీ నియోజకవర్గ నాయకత్వం మరియు తెలంగాణ ఉద్యమ నాయకుల అధ్వర్యంలో కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకల సందర్భంగా బర్త్ కేక్ ను కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జేవంత నక్షత్రం,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రావుప్,జిల్లా నాయకులు గడ్డం వెంకటరెడ్డి,ఈశ్వర్,కుమార్,యూత్ అధ్యక్షులు పరమేష్, సోషల్ మీడియా



అధ్యక్షులు సుభాష్ వాంకడ,హరి శంకర్,హలీం,మహేందర్ ,సత్తిరెడ్డి,కొంబ ,చందు ,డేవిడ్,భాస్కర్, నరసింహ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు వెంటనే మంజూరు చేయాలి

**బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్ • మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

**ఇబ్రహీంపట్నం (జనంసాక్షి) :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని బీజేపీ యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ అధ్యర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా కిషన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య యాదవ్,బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశాలు రేషన్ కార్డుల గురించి స్పష్టమైన హామీ ఇవ్వాలని గత పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు ఆరు గ్యారంటీ లను వెంటనే



అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మహిళలకు 2500 వెంటనే ఇవ్వాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకొని రేషన్ కార్డులు మంజూరు చేయడం లో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి, ఎస్సీ మోర్చా భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్ నాగిని యాదయ్య,యాచారం మండల ప్రధాన కార్యదర్శి నడి కుడి కృష్ణ,మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, బీజేవైఎం నాయకులు సంతోష్ గుప్తా,పగడాల శ్రీశైలం, రవీందర్ రెడ్డి, శాంతి కుమార్,కొండాపురం నాగరాజు, దయాకర్, సురేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు



# ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏలోకి చేర్చాలి

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ యాచారం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్**



**ఇబ్రహీంపట్నం,జులై 24(జనం సాక్షి) :** ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ ఏలోకి చేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ పిలుపు మేరకు యాచారం మండల నీలం శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని .జీవో నెంబర్ 15 వెంటనే రద్దు చేయాలని, 100 కోట్ల బడ్జెట్ను ముదిరాజ్ ల సంక్షేమానికి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వంను కోరారు. ఈ కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి గణేష్, మాజీ ఉపసర్పంచ్ నర్సింహా,సంఘం నాయకులు రాములు, మహేందర్, బాలకృష్ణ, నర్సింహా, శ్రీరాములు, యాదయ్య, యోగేందర్ పాల్గొన్నారు

# ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘానికి అధ్యక్షులుగా మాణిక్ రెడ్డి



**మొయినాబాద్ (జనంసాక్షి) :** జిల్లా కమిటీని ఆహ్వానించి అభిమానించి ఆదరించిన విధానం మాకు చాలా సంతోషాన్ని కలిగించింది. ఎల్లప్పుడూ మీరు అందరూ ఇలాగే కలిసి కట్టుగా ఉంటూ ఫోటోగ్రఫి రంగానికి మరింత సేవ చేయాలని మనసారా కోరుకుంటూ మరొక్కసారి మొయినాబాద్ మండల ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు మాణిక్ రెడ్డి అన్న కి ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ కి ప్రధాన కార్యదర్శి సుధాకర్ కి కోశాధికారి నరసింహ కి, కుటుంబ భరోసా ఇంచార్జ్ నరేష్ కి సలహాదారులు నియమితులైన రఘు అన్నకి,యాదగిరి అన్నకి, శశిధర్ కి,రమేష్ చారికి అభినందనలు తెలియజేస్తూ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ గా నియమితులైన శివకి, సిద్దుకి, రామకృష్ణ రెడ్డికి,సందీప్ కి, ప్రదీప్ కి జిల్లా కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. కార్యక్రమ బాధ్యతలను తమ భుజాలపై వేసుకుని ముందుకు నడిపించిన విష్ణు అన్న,మధు సాగర్, శ్రవణ్, మిగతా మిత్రులందరికీ పేరు పేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదములు తెలిపారు.

# వర్షాభావ ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు పూర్తి చేయాలి

**రాజేంద్రనగర్, జూలై 24(జనం సాక్షి) :** చిద్రమైన గోతులతో ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా మున్సిపల్ అధికారులు పెండింగ్ పనులు పూర్తి చేయాలని, అలాగే వర్షాభావ ప్రభావం తో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేంద్ర పేర్కొన్నారు. చైర్మన్ కస్తూరి నరేందర్ ఆదేశాలతో బుధవారం వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తంతో కలిసి మున్సిపల్ ఏఈ సంజయ్ కుమార్కు దెబ్బతిన్న పలు కాలనీలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా బిఆర్సి పక్కన వున్న రోడ్డు లోనుంచి హెచ్ఆర్డిసిఎల్ కొత్త రోడ్డులోకి వెళ్లే రోడ్డులో ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న గుంతలను లెవలింగ్ చేయించారు. తొందరగా ప్యాచ్ వర్క్ పూర్తి చేయవలసిందిగా అలాగే బీఆర్సీ ముందు ఉన్న గుంతలను కూడా పూడ్చల్సిందిగా ఏఈని కోరారు.

# అందరి సహకారంతోనే తాండూరు డిపోకు మంచి పేరు తెచ్చా





- బదిలీ వేడుకలో డిఎం సమత వెల్లడి
- ఘనంగా వీడ్కోలు తెలిపిన ఉద్యోగులు సిబ్బంది

**తాండూరు జులై 24(జనంసాక్షి) :** డ్రైవర్లు కండక్టర్లు డిపో సిబ్బంది సమిష్టి సహకారంతోనే తాండూరు డిపోను రాష్ట్రస్థాయిలో ఒక పేరు తెచ్చానని డిపో మేనేజర్ సమత పేర్కొన్నారు. తాండూరు డిపో నుంచి హైదరాబాద్ దిల్ సుఖ్ నగర్ డిపోకు ఆమె బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు సమావేశం బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. డిపోలోని ఆమె ఛాంబర్ నుంచి గ్యారేజీ సమావేశం వేదిక వద్దకు ఉద్యోగులు, సిబ్బంది పూల వర్షం కురిపిస్తూ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను కొనియాడారు. డిపో మేనేజర్ సమత గద్గస్వరం తో మాట్లాడుతూ కన్నీటి పర్యంతమై డిపోను ఉద్దేశించి మాట్లాడారు. ఉద్యోగ బాధ్యతలు ఎవరినైనా మనసు నొప్పించి ఉంటే క్షమించాలని కోరారు.ఏ ఉద్యోగైనా క్రమశిక్షణ, విధి నిర్వహణలో అంకితభావం, పై అధికారుల ఆదేశాలను తూచా తప్పకుండా పాటించడం అలవర్చుకుంటే ఆ వ్యక్తికి సంస్థలో ప్రత్యేకమైన విలువ, స్థానం ఉంటుందని తెలిపారు. డిపోలో కొన్ని సందర్భాలు మనోవేదనకు గురైనా మీ అందరి సహకారంతో నా బాధ్యతలను చక్కగా నిర్వర్తించానని తెలిపారు. ఇప్పటివరకు 13 డిపోల్లో పనిచేశానని, ఎక్కడా విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా, నిబద్ధత కోల్పోకుండా అంకిత భావంతో పని చేశానని అన్నారు. కొన్ని అత్యవసర సమయా ల్లో కుటుంబ సభ్యులను కాదనీ విధులకే ప్రాధాన్యతనిచ్చానని పేర్కొంటూ కంటనీరు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా డిపో ఉద్యోగు లు డ్రైవర్లు కండక్టర్లు ఆమెకు శాలువా పూలమాలతో సత్కరించారు. కార్యక్రమం లో సూపరింటెండెంట్ రవి కిరణ్, యం.ఎఫ్ కీర్తి కుమార్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు, డ్రైవర్లు, కండక్టర్లు, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**చేవెళ్ల,జూలై 24 (జనంసాక్షి)** బిఆర్ఎస్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆపార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి జన్మదిన కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు, మాజీ ఎంపీ బాలరాజులు మాట్లాడుతూ...కేటీఆర్ కారణజన్ముడు అని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అని చెప్పారు. కేటీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ఎస్ పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కేటీఆర్ మునుముందు మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని పార్టీ నాయకులు భగవంతుడిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మల్లారెడ్డి, నరహరి రెడ్డి, నరసింహులు, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చి రెడ్డి, దందు సత్యనారాయణ, చందు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు, మాజీ డైరెక్టర్ కృష్ణ, వెంకటేష్, చందు, కనీస వేతనాల కమిటీ మాజీ చైర్మన్ నారాయణ, వివిధ గ్రామాల బిఆర్ఎస్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## దోమలో ఘనంగా పోచమ్మ బోనాలు

దోమ జులై 24(జనం సాక్షి): మండల కేంద్రంలో పోచమ్మ బోనాలు బుదవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుండి అమ్మవారికి ప్రజలు భక్తి శ్రద్దలతో నైవేద్యాలు సమర్పించి సాయంత్రం పెద్దయెత్తున బోనాలతో అమ్మవారికి ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ ఆలయ నిర్మాణ దాత ఎన్ ఆర్ ఐ మాలి నిరంజన్ రెడ్డి, దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ధరణి నివేదికలను త్వరితగతిన పూర్తి చేయండి.

**ఆర్డిఓ యం శ్రీనివాసరావు**



తాండూరు జులై 24(జనంసాక్షి) ధరణి నివేదికలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవో యం. శ్రీనివాసరావు పేర్కొన్నారు.బుధవారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి తహశీల్దార్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ యం శ్రీనివాసరావు మాట్లాడుతూ ధరణి ఫైళ్లను పరిశీలించి ధరణి నివేదికలు పంపవలసిందిగా తహశీల్దార్లందరికి అదేశించారు.ఈ కార్యక్రమంలో తాండూరు, కొడంగల్, యాలాల్, దుద్యాల్, బషీరాబాద్, దౌల్తాబాద్ తహశీల్దార్లు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్




**ఎల్బీనగర్,జూలై 24 (జనం సాక్షి) :** జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయం లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ మర్యాద పూర్వకంగా కలిసిన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వచ్చే నెలలో బోనాల ఉత్సవాలు సందర్భంగా బోనాల ఏర్పాట్లకు నిధులని తొందరగా విడుదల చేయాలి అని ,అలాగే అమ్మవారికి బోనం సమర్పించే ఆడబిడ్డలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేయాలి అని వివరించడం జరిగింది..వారు సానుకూలంగా స్పందించి నిధులు విడుదల చేస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది అనంతరం కమిషనర్‌కి కార్పొరేటర్ వినతి పత్రం అందజేశారు..

## సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు



**ఎల్బీనగర్ జూలై 24 (జనం సాక్షి)** నవతరం నాయకుడు జనహృదయ నేత భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కే. టీ రామారావు జన్మదినోత్సవం సందర్భంగా గడ్డిఅన్నారం భారాస ఆధ్వర్యంలో దిల్సుక్ నగర్ సాయి బాబా దేవాలయంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్, బిచినేపల్లి వెంకటేశ్వరరావు, రమేష్ ముదిరాజ్, రవీందర్ రెడ్డి, ప్రదీప్ గౌడ్, తిరుపతి, విజయలక్ష్మి, విక్కీ గౌడ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## మల్రెడ్డి రామ్ రెడ్డికి కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం,జులై 24(జనం సాక్షి ) :** రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని తొర్రూరు గ్రామంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వారి నివాసంలో మల్రెడ్డి రామ్ రెడ్డిని మాజీ జైల్ అడ్వైజర్ బోర్డు మెంబెర్ లైన్ కె.వి రమేష్ రాజు,సోషల్ మీడియా ఇంచార్జి ఎన్ను గోవర్ధన్ రెడ్డి గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్ర ˆమంలో నాయకులు జైపాల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శివలింగం తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఇబ్రహీంపట్నం, జులై 24(జనం సాక్షి )** మంచాల మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ తాళ్ళ పల్లి గూడ పాఠశాలలో పని చేసి బదిలీ పై వెళ్ళిన ఉపాధ్యాయులు లతా మంగేష్కర్, పూజరి రమేశ, సంజీవ రెడ్డి మరియు సురేష్ కుమార్ లను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అదే విధంగా బదిలీలలో పాఠశాలకు నూతనం గా విచ్చేసిన ఉపాధ్యాయులు చంద్రారెడ్డి, అచ్చిరెడ్డి, అనంతలక్ష్మి మరియు అనితలకు స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజు, సుదర్శన్ రెడ్డి గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం ఆర్టీసికి ద్రోహం చేసింది

**కే రాజిరెడ్డి టిజిఎస్ఆర్టీసి ఎస్ డబ్ల్యూయు ఐఎన్టియుసి**



**ఎల్బీనగర్, జులై24, (జనం సాక్షి):** భారాస పార్టీ అదికారంలో ఉన్నప్పుడు ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండ ద్రోహం చేసింది. భారాస పార్టీ, హరీష్ రావు అసెంబ్లీలో తప్పుడు సమాచారం ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను అని టిజిఎస్ ఆర్టీసి ఎస్ డబ్ల్యూయు ఐ ఎన్ టి యు సి రాష్టకమిటి పక్షాన కే రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్క్యూలర్ నెం.పిడి 06/2022 తేది 04-07-2022 ద్వార దశాబ్ద కాలం 1978 నుండి చనిపోయిన కుటుంబ సభ్యుల పిల్లలకు రెగ్యులర్ ప్రాతిపధికంగా ఇచ్చే ఉద్యోగాలను పై సర్క్యూలర్ ద్వార కన్సాలిడేటెడ్ ఫే కింద నియామాకాలు చేపట్టింది.

గత ప్రభుత్వం మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు రెగ్యులర్ ప్రాతిపాధకన ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుండే. సర్క్యూలర్ నెం.పిడి 8/2022 తేది 9-8-2022 ద్వార కన్సాలిడేట్ ఫే క్రింద నియామాకాలు చేపట్టడం జరిగింది. 2022-2023 లో 168 మంది సెక్యూరిటి వారిని, 813 మంది కండక్టర్లను కన్సాలిడేట్ పైన నియమిం చడం జరిగింది. వాస్తవాలు ఈ విధంగా ఉంటే హరీష్ రావు భారాస ప్రభుత్వం రెగ్యులర్ ప్రాతిపాధికన నియామాకాలు చేసింది. కాని కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రెగ్యులర్ గా ఇచ్చే ఉద్యోగాలను కన్సాలిడేట్ ఫేమెంట్ పైన నియామాకాలను చేస్తుందని అసెంబ్లీలో తప్పుడు సమాచారం ఇవ్వడాన్ని తీవ్రంగా ఖడిస్తున్నామన్నారు.

తెలంగాణ వచ్చిన 2014 లో 57 వేల మంది ఉన్న కార్మికులు అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన విలీన బిల్లులో 43 వేలు గా పేర్కొన్నారు. అంటే 14 వేల మంది కార్మికులు రిటైర్ మరియు ఇతర కారణాల వలన తగ్గారు. గత 10 సంవత్సరాల కాలంలో 14 వేల మంది కార్మికులు తగ్గినారు కానీ ఒక్క నియామాకం చేపట్టకుండ ఆ పనిభారాలను మిగిలిన కార్మికుల పైన 14 వేల మంది చేయవలసిన పనులు చేయిస్తూ 14 నుండి 16 గంటల వరకు పని భారాలను పెంచడం జరిగింది. కాని హరీష్ రావు తమ ప్రభుత్వంలో 8 గంటలు ఉన్న పని గంటలను కాంగ్రేస్ ప్రభుత్వం 14 నుండి 16 గంటలకు పెంచారు అని చెప్పడాన్ని ఖండిస్తున్నాము. ఆర్టీసి కార్మకుల జీతాల నుండి రికవరీ చేసిన డబ్బులను సీసీఎస్ కు చెల్లించకుండ దివాల తీయించింది భారాస.7 రోజుల లోపు వచ్చే లోన్స్ 2 సంవత్సరాలైన రాకుండ చేసి ఇబ్బందుల పాలు చేసింది కూడా భారాసనే. ఆఖరికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన అమలు చేయని వారు కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత డబ్బు చెల్బించి సమస్య పరిష్కరించి లోన్స్ రెగ్యులరైజ్ చేసింది కాంగ్రేస్ ప్రభుత్వం.పిఎఫ్ డబ్బులు కూడ గత ప్రభుత్వమే వాడుకుంది. 2013 వేతన సవరణ డబ్బులు చెల్లించకుండ ఇప్పటి వరకు పెండింగ్ లో పెట్టింది.2017 మరియు 2021 రెండు వేతన సవరణలు ఇవ్వకుండ ఆర్టీసి కార్మికులను ఆరిక ఇబ్దందులకు గురి చేసింది. ఆర్టీసిలో యూనియన్లను లేకుండ చేసింది. గత ప్రభుత్వం హైకోర్టు నుండి ఆదేశాలు ఇప్పించి నప్పటికి అమలు చేయకుండ కాలయాపన చేసింది భారాస 15-9-2023 నాడు గెజిట్ నోటిఫికేషన్ వచ్చినప్పటికి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 9-10-2023 వరకు 25 రోజుల సమయం ఉన్నప్పటికి భారాస ప్రభుత్వం ఎందుకు అపాయింటెడ్ డే కూడా ప్రకటించ లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.

### వికలాంగుల మనోభావాలు దెబ్బతినెలా ప్రవర్తించిన

# స్మిత సభర్వాల్ వెంటనే క్షమాపణ చెప్పాలి

- రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మిత సభర్వాల్ కు ఎక్కడిది..?
- ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదు.. వికలాంగుల ప్రతిభ ముందు స్మిత సభర్వాల్ ప్రతిభ ఎంత
- ఎన్.పి.ఆర్.డి జిల్లా అధ్యక్షుడు జే దశరథ్



**తాండూరు జులై 24(జనంసాక్షి) :** వికలాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మిత సభర్వాల్ కు ఎక్కడిదని,వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్పై చర్య తీసుకోవాలని ఎన్.పి.ఆర్.డి జిల్లా అధ్యక్షుడు జే దశరథ్ డిమాండ్ చేశారు. బుధవారం తాండూర్ పట్టణంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల రిజర్వేషన్లపై స్మిత సభర్వాల్ చేసిన వ్యాఖ్యలపై తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జే దశరథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా చెలామణి అవుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వ సర్వీస్లలో రిజర్వేషన్స్ అవసరం లేదని ప్రకటించడం ఆమె అహంకారంకు నిదర్శనం అన్నారు.కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారని ప్రశ్నించారు.ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదని అంగవైకల్యం కలిగిన అనేక మంది సమాజంలో అద్భుతలు సృష్టిస్తున్న విషయం గుర్తించుకోవాలని అన్నారు.

వికలాంగుల మనోభావాలు దెబ్బతినెలా ప్రవర్తించిన స్మిత సభర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 యొక్క మార్గదర్శక సూత్రాలైన సమానత్వం మరియు వివక్షకు వ్యతిరేకంగా ఆమె ట్విట్టర్లో ప్రకటించడం జరిగిందని అన్నారు.ముంబైకి చెందిన ఆంకాలజిస్ట్ డాక్టర్ సురేష్ అద్వానీ వికలాంగుడు అయినా వృత్తిలో విజయం సాధించిన విషయం గుర్తించాలని అన్నారు. లూయిస్ బ్రేయిలీ, స్టీఫెన్ హాకింగ్, హెలెన్ కెల్లర్ వికలాంగులు అయినప్పటికీ సమాజం కోసం కృషి చేసినరనే విషయం గుర్తించాలని అన్నారు. హిరసింఘాల్ అంగ వైకల్యం ఉన్న ఐఏఎస్ టాపర్గా నిలిచారాని అన్నారు. వికలాంగుల ప్రతిభ గురించి ఏసీ రూములో కూర్చునే స్మిత సభర్వాల్కు ఏమి తెలుసనీ అన్నారు. వికలాంగుల పట్ల ఆమెకున్న సంకుచిత మానసత్వం బయట పడిందని అన్నారు.

ఐఏఎస్ లు ఫీల్డ్ వర్క్ చేయాలని, వికలాంగులు ఐఏఎస్ అయితే ఫీల్డ్ వర్క్ చేయలేరని ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అంగవైకల్యం శరీరానికే తప్ప ప్రతిభకు కాదని, వికలాంగులు అనుకుంటే ఏదైనా సాధిస్తారని అన్నారు. వికలాంగులను కించపరిచే విదంగా మాట్లాడిన ఆమెపై 2016ఆర్.పి. డబ్ల్యూ డి చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్య మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే స్పందించి ఆమెపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి సుమోటగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్.పి.ఆర్.డి జిల్లా మహిళా కన్వీనర్ కే సావిత్రమ్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కి భిన్నంగా స్మిత సభర్వాల్ వ్యాఖ్యలున్నాయని అన్నారు.వికలాంగులకు రిజర్వేషన్స్ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దాన్ని కాదనే హక్కు ఆమెకు ఎక్కడిదాని ప్రశ్నించారు. వికలాంగులు ఒంటరి కాదని, వారి జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందాన్నారు.

వికలాంగులను ఆదరించాల్సిన ఐఏఎస్ వారి మనోభావాలు దెబ్బ తినే విదంగా మాట్లాడడం సిగ్గుచేటని అన్నారు. రిజర్వేషన్లపై ఆమె వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు.స్మిత సభర్వాల్ కు కనీస సామజిక స్పృహ లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, డి.పి.ఆర్.ఎస్ సభ్యులు బాబ్దరి అశోక్, మ్యతారి గణేష్ ,యం.డి షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ హామీలు వెంటనే అమలు చేయాలి



**చేవెళ్ల,(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షుడు కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్లలో భాజపా ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ క్రిష్ణయ్య కు వినతి పత్రం అందజేశారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, కృష్ణ గౌడ్, శర్వలింగం, అడ్డెట్ల శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనా రాయణ, వైభవ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అభిలాష్, అశోక్, జయసింహ రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## ఓ ఇంటిలో పేకాట ఆడుతున్న వ్యక్తులను పట్టుకొని అరెస్టు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు

**కుత్బుల్లాపూర్ జూలై 24 (జనం సాక్షి) :** చట్ట వ్యతిరేకంగా జూదం (పేకాట) ఆడుతున్న 13 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన సంఘటన బుధవారం జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసులు తెలిపిన ప్రకారం ఇలా ఉన్నాయి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భూదేవి హిల్స్ కాలనీలోని ప్లాట్ నెంబర్ 179 శ్రీ దుర్గా భవాని నిలయం ఇంటిలో పేకాట ఆడుతున్నట్లుగా సమాచారం అందుకున్న సబ్ ఇన్స్పెక్టర్ శంకర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి రైడ్ చేసి 13 మంది వ్యక్తులను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో కే నవీన్, సంతోష్ కుమార్, వెంకట్ రెడ్డి, సయ్యద్ నాయక్, మహేందర్, భాను ప్రకాష్, పన్నాల అశోక్, మల్లారెడ్డి, శ్రీనివాస్, వి పరుశురాం, వనం శ్రీనివాస్, వెంకటస్వామి లు వీరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగింది.

## హిందువుల మనోభావాలు దెబ్బతినే విదంగావ్యాఖ్యలు చేసిన కదిరే కృష్ణ పై చర్యలు తీసుకోవాలి

### బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేషం



**తాండూరు జులై 24(జనంసాక్షి) :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిపై కదిరే కృష్ణ చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేషం పేర్కొన్నారు. బుధవారం తాండూరు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కదిరే కృష్ణ వెంకటేశ్వర స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందునంకు గాను తాండూర్ పోలీస్ స్టేషన్లో రాతపూర్వకంగా కంప్లీట్ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేషం మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతినే విదంగా వ్యాకలు చేయడం సరికాదన్నారు. హిందు దేవుళ్ల పై విమర్శించే విదంగా మాట్లాడడం దగదన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి పై నిందలు పోపుతు ఇష్టానుసారంగా మాట్లడితే తగిన మూల్యం తప్పదన్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి పై ఆరోపణలు చేసి వారి గతి మీకు పడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చలో ఇంద్ర పార్క్ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఏఐటియుసి నాయకుల పిలుపు



**కుత్బుల్లాపూర్ జూలై 24 ( జనం సాక్షి) :** ఈనెల 26వ తేదీన భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటియుసి నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు హరినాథ్, శ్రీనివాస్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో భవన నిర్మాణ కార్మికుల అడ్డా కూలీల ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నిత్యం భవనాలు నిర్మించే కార్మికులకు సొంత ఇల్లు లేకపోవడం బాధాకరమన్నారు. గత 15 సంవత్సరాల క్రితం సిపిఐ , ఏఐటీయుసీ ల పోరాటాల వల్ల వచ్చిన సంక్షేమ చట్టాలే నేటికి భవన నిర్మాణ కార్మికులకు కొనసాగుతున్నాయి అన్నారు. భవన నిర్మాణ కార్మికుల ప్రమాదవశాత్తు భీమా ఐదు లక్షల రూపాయల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సామెల్, ముసలయ్య, రవి, ఆశప్ప, యాదగిరి, రాములు, ఆరోగ్యం, వెంకటేష్, యాకయ్య, సైదులు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ గా బాధ్యతలు చేపట్టిన ఎంపీటీవో గాలి యాదయ్య



**బషీరాబాద్, జూలై 24 (జనం సాక్షి) :** బషీరాబాద్ మండల ఎంపీడీవో గా గాలి యాదయ్య బాధితులు చేపట్టారు. యాలాల మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తుండగా బషీరాబాద్ మండలం కూడా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బుధవారం రోజున ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నారు.

## జగద్గిరిగుట్ట డివిజన్లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### వేడుకలలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ జూలై 24 ( జనం సాక్షి) :** బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్ కార్పొరేటర్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ యువజన నాయకులు కొలుకుల జైహింద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్మికులను ఆహ్వానించి వారి చేతుల మీదుగా కేక్ కట్ చేపించి కార్మికులను శాలువాలతో సన్మానించా రు. ఈ సందర్భంగా జై హింద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మంత్రిగా రాష్ట్రానికి అందించిన సేవలను ఆయన గుర్తు చేశారు. కేటీఆర్ లాంటి యువ నాయకుడు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. కార్యక్రమంలో వివిధ బస్తిల అధ్యక్షులు. లక్ష్మణ్. విట్టల్ ముదిరాజ్. సిహెచ్ దాసు. సత్యరాజు. సాయిలు యాదవ్. రాయి రాజేష్. వినోద్. జైపాల్ రెడ్డి. మైలారం రాజు. అనిల్ రెడ్డి. నర్సింలు. రవికుమార్. డివిజన్ యూత్ అధ్యక్షులు. రాయి విగ్నేష్ పాల్గొన్నారు.

# చేవెళ్లలో కొండా వెంకట రంగారెడ్డి వర్ధంతి



**చేవెళ్ల,జూలై 24 (జనంసాక్షి)** బుధవారం నాడు కొండా వెంకట రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రములోని షాబాద్ చౌరస్తాలో ఉన్న కొండా వెంకట రంగారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు గౌడ్ మరియు చేవెళ్ల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి మాట్లాడుతూ...కొండా వెంకట రంగా రెడ్డి 12 డిసెంబర్ 1890 నాడు జన్మించారు, 24 జూలై 1970 నాడు మరణించారు. కొండా వెంకరంగా రెడ్డి ఒక భారతీయ రాజనీతిజ్ఞుడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలితరం రాజకీయ నాయకుడు. 1959 నుండి 1962 వరకు ఆంధ్ర ప్రదేశ్ మొదటి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. నిజాం పాలనలోజాగీర్దార్లకు వ్యతిరేకంగా తెలంగాణ తిరుగుబాటును పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు. ఇతని పేరు మీదుగానే రంగారెడ్డి జిల్లాకు ఆ పేరు వచ్చింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అడ్డెట్ల శ్రీనివాస్, అశోక్, కుమార్ గౌడ్, వైభవ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, కృష్ణ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, మధుకర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, భాస్కర్, అభిలాష్ బాబు, రిషికేష్, జై సింహ రెడ్డి, నవీన్, దామోదర్ చారి, మహేందర్ , నాగేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.